MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 28 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## ప్రపంచం చూపు

# భారత్ వైపే



- ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీని మార్చుతాం
- ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది
- ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'.
- సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు.
- అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి చెన్నై**

ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటీష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో - మిగతా3లో

# ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర



**47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటన**

**47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ**

**37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ కేటాయింపు**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. - మిగతా3లో



# మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన

# మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు - మిగతా3లో

# పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

- నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంకు వివరించిన సిఎస్ విజయానంద్
- సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పన
- 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యం
- రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు - సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని - మిగతా3లో

## ప్రకాష్ రెడ్డి

# నీ పద్ధతి, మార్చుకో

- లేకుంటే కలుగులో దాక్కున్నా వదిలి పెట్టం
- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్
- మీ సభ్యులపై నమ్మకం ఉంటే రామేశ్వరం వరకు ఎందుకు వెళ్లావ్
- అంత ధైర్యం ఉంటే.. నీ సోదరుల్ని రామగిరికి పంపి ఉండొచ్చు కదా



# ప్రపంచం చూపు ఇక భారత్ వైపే

-మొదటిపేజీ తరువాయి

అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

'1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ**

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటిది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షిణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని



సాధిస్తున్నారు.

**ఎనర్జీ రంగంలో ఏపీ ముందు**

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

**ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి**

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది.' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పిఠాపురం

**కాకినాడ :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కల్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కల్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటే పవన్ కల్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కల్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కల్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కల్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కల్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవడం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు

పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.



పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామమన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామమన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఊటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి, ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి %ఢ% ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ తో జీవీ ద్వారా 6,000 ఎం.డబ్ల్యూ సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు, ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది.ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి ?నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి, వ్యయ-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు)?కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. ఈ సమావేశంలో సిఎండి ఎపి ఇపిడిసిఎల్ ఐ పృధ్వీతేజ్, సిఎండి ఎస్పిడిసిఎల్ కె.సంతోషరావు, సిఎండి సిపిడిసిఎల్ ఎకెవి భాస్కర్ లతో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్ను భరద్వాజ్, శిరీష్ సాంఖే, సుశ్రుత్ హెల్వాత్కర్, దీపక్ బవారీ,రోన్ని ఖన్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

-మొదటిపేజీ తరువాయి

ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. లిడవిలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

-మొదటిపేజీ తరువాయి

ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## ప్రకాష్ రెడ్డి నీ పద్ధతి, మార్చుకో

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 28** రాప్తాడు నియోజకవర్గం లోనిరామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరు మీద రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ పద్దతి.. నీ మాట తీరు రెండూ మార్చుకోకపోతే ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎంపీపీ ఎన్నిక సమయంలో ఏ పార్టీ సభ్యులైనా వారి ఇష్టపూర్వకంగా వ్యవహరించే హక్కు ఉంటుందన్నారు. వారి సభ్యులు 8మంది ఉన్నా.. ప్రకాష్ రెడ్డి ఎందుకు హంగామా చేశారో సమాధానం చెప్పాలన్నారు. విప్ జారీ పేరుతో కొందరు బీసీ నాయకులను అక్కడికి పంపి.. ఉద్దేశ్యపూర్వకంగా కవ్వింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. తన వాహనంలో మారణాయుధాలతో మనుషుల్ని పంపించారన్నారు. ఆ రోజు టీడీపీ నాయకులు చాలా సంయమనంతో.. పోలీసులు అప్రమత్తతో వ్యవహరించారన్నారు. టీడీపీ నాయకుల వాహనాల్ని ధ్వంసం చేసి.. పైగా తామే బీసీ నాయకులపై దాడి చేసినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పై ప్రతిసారి విమర్శలు చేస్తూ... పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ నాయకులపై దాడులు అనే బదులు.. రామగిరికి మీ సోదరులిద్దరినీ పంపి ఉండొచ్చు కదా అని ప్రశ్నించారు. అధికారం అనుభవించేందుకు, దోచుకునేందుకు మీ అన్నలు ఉండాలి.. గొడవలకు బీసీ నాయకుల్ని బలి చేస్తారా అంటూ నిలదీశారు. మాకు బలం ఉందని చెప్పుకునే ప్రకాష్ రెడ్డి ఎందుకు క్యాంపుల పేరుతో డ్రామాలు ఆడావో చెప్పాలన్నారు. పైగా ఈ రెవెన్యూ డివిజన్ కు సంబంధం లేని పెనుకొండకు వెళ్లి అక్కడ మీ జిల్లా అధ్యక్షురాలితో కలిసి నాటకాలు ఆడటం ఏంటని ప్రశ్నించారు. పైగా పోలీసుల మీదకు ఒక రౌడీలా వెళ్తూ బూతులు తిడతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఎంపీటీసీ సభ్యులపై మీకు నమ్మకం లేక వారిని రామేశ్వరం వరకు తీసుకెళ్లి ఇబ్బందులు పెట్టారన్నారు. పేరూరు-2 ఎంపీటీసీ కూతురుకి ఆరోగ్యం బాగా లేకపోతే.. చూసేందుకు వెళ్లకుండా కట్టడి చేశారన్నారు. చివరకు ఆమె వారి చెరనుంచి తప్పించుకుని వస్తే మేము కిడ్నాప్ చేసినట్టు పుకార్లు పుట్టించారన్నారు. ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పని చేసిన నీకు ఇలా వ్యవహరించేందుకు సిగ్గుగా లేదా అంటూ సునీత మండిపడ్డారు. నువ్వు ఇంకా అధికారంలో ఉన్నావన్న భ్రమలతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నా.. మేము మౌనంగా ఉండటానికి ప్రధానంగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన ఎలాంటి హింసాత్మక సంఘటనలు వద్దని.. ప్రశాంతంగా అభివృద్ధి వైపు వెళ్లాలని చెబుతున్నారు కాబట్టే.. నువ్వు ఇలా చేయగలుగుతున్నావ్ అన్నారు. ఇక నుంచైనా పద్ధతి, మాట తీరు మార్చుకోకపోతే.. మేమేంటో కూడా చూపించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.....

## ఇలా అయితే ఎలా..

## తమ్ముళ్ల మధనం

**విజయవాడ :** నాటి ప్రభుత్వంలో వైఎస్ జగన్ నా ఎస్.సిలు, నా బీసీలు, నాఎస్టీలంటూ ప్రతి చోట నినాదాలు చేసేవారు. పేదరికంతో సంబంధం లేకుండా జగన్ నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మిగిలిన వర్గాలు దూరమయ్యాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంతో పాటు అగ్రకులాలన్నీ దూరం కాగా, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలన్నవారు కూడా జగన్ కు చేరువ కాలేదు. ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకుని పోతూ, పేదరికంలో కులాలు, మతాలు చూడకుండా ఉండాలన్నది అందరి ఆలోచన. అలా చేయకపోబట్టే జగన్ తాను ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా గెలుపును అందుకోలేకపోయారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా అదే తరహా రాజకీయాలు చేయడమేంటని టీడీపీలోని సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలు కూడా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టులు పెడుతున్నారంటే అందుకు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. లేకుంటే జగన్ కు పట్టిన గతే టీడీపీకి కూడా పడుతుందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోషల్

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన మంత్రి సుభాష్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈరోజు 2 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కో కేంద్రంలో 120 మంది 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, మరలా మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక ట్రైనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు తప్పకుండా హాజరైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని.. కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో మహిళలపై సానుభూతి ఉందని.. మహిళలు మాత్రమే బట్టలు కుడతారని తెలిస్తే వారికి ఉపాధి కల్పించాలని మహిళలకే బట్టలు కుట్టమని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి కుట్టడానికి బట్టల ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన 40 సంవత్సరాల లోపు వితంతువులకు ఎంబ్రాయిడరీ కోర్స్ ఉచితం గా నేర్పిస్తూ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రోజుకు 300 రూపాయలు వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. త్వరలో రామచంద్రపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాలలో నియోజకవర్గంలోని 10, ఇంటర్ చదువుకున్న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏడాదికి సుమారు 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీఓ డి అఖిల, బీసీ కార్పొరేషన్ కోఆర్డినేటర్ కే ఈశ్వర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎపిలో మూడు మెడికల్ కాలేజీలో మైక్రోబయాలజీ ల్యాబొరేటరీలు

**కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ వెల్లడి**

**యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ సర్వైలెన్స్ పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్**



**అంకుశం ప్రతినిధి ఢిల్లీ : మార్చి 28 :** నేషనల్ ప్రోగ్రాం ఫర్ ద కంటైన్‌మెంట్ ఆఫ్ ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (NAP-AMR) కింద మైక్రోబయాలజీ ల్యాబొరేటరీలు 14 రాష్ట్రాల్లో మొత్తం 50 ప్రయోగశాలలు ఆధునీకరించినట్లు తెలిపారు. ఎపిలో ఈ ప్రయోగశాలలు గుంటూరులో గుంటూరు మెడికల్ కాలేజీలో, విశాఖపట్టణం లో ఆంధ్ర మెడికల్ కాలేజీ లో , తిరుపతిలో ఎస్.డి మెడికల్ కాలేజీలో వున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ వెల్లడించారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), వైజాగ్ ఎంపి మతుకుమిల్లి శ్రీభరత్ కలిసి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖను యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అభివృద్ధి పై లోక్ సభలో అడిగిన ప్రశ్నకు శుక్రవారం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు. యాంటీబయాటిక్స్ పై అవగాహన కల్పించటానికి, యాంటీబయాటిక్స్ దుర్వినియోగాన్ని నివారించడానికి పోస్టర్లు, వీడియోలు, రేడియో జింగిల్స్ 12 స్థానిక భాషల్లో సిద్ధం చేసి పలు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు పంపించటం జరిగిందన్నారు.. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ శిక్షణ కార్యక్రమాల కోసం 2021-22లో రూ.666.89 లక్షలు, 2022-23 లో రూ.777.81 లక్షలు, 2023-24 లో రూ.919 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నేషనల్ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ సర్వైలెన్స్ నెట్‌వర్క్ (NARS-Net) కింద యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (AMR) పర్యవేక్షణ కోసం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 60 ప్రయోగశాలలు అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. నేషనల్ ప్రోగ్రాం ఫర్ ద కంటైన్‌మెంట్ ఆఫ్ ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (NAP-AMR) కింద 2017-2023 మధ్య కాలంలో నిర్వహించిన యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (AMR) విశ్లేషణలో 9 ముఖ్యమైన సూక్ష్మజీవాలను పరిశీలించటం జరిగిందని చెప్పారు. . యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (AMR) పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 2021లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (Indian Council of Medical Research) కలకత్తాలోని టాటా మెడికల్ సెంటర్ తో కలిసి ఒక సర్వే నిర్వహించిందని స్పష్టం చేశారు.

## రైతులకు మీరు జవాబుదారీగా పని చేయండి

**నూతన సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**4సబ్ స్టేషన్ల పరిధిలో 16మందికి నియామక పత్రాలు అందజేత**






**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 28:** రాప్తాడు నియోజకవర్గం లోని అన్నిగ్రామాల్లో ఉన్న ప్రజలకు, రైతులకు మీరు జవాబుదారీగా పని చేయాలని సబ్ స్టేషన్ నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్లలో ఆపరేటర్లకు ఆమె నియామక పత్రాలు అందజేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రాలు అందుకున్న ఆపరేటర్లు ఎమ్మెల్యే సునీతకు ధన్యావాదాలు తెలిపారు. రామగిరి మండలం కుంటిమద్ది, చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం, అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, కొడిమి గ్రామాల్లో ఏర్పాటైన విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని వీరు ఒకటవ తేది నుంచి విధుల్లోకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారన్నారు. ముఖ్యంగా రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉంటాయన్నారు. ఇలాంటి సమయంలో విద్యుత్ శాఖలో పని చేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా.. అది పరిష్కారమయ్యే వరకు శ్రమించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా సిబ్బందిపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## అనంతపురం కార్పొరేషన్‌లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

**: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



**అంకుశం ప్రతినిధి న్యూఢిల్లీ, మార్చి 28 :** అనంతపురం జిల్లా అనంతపురం నగర పరిధిలోని కార్పొరేషన్ లో భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో సమగ్ర భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ (Underground Drainage System) ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి వర్యులు మనోహర్ లాల్ ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (AMRUT) 2.0 పరిధిలో 100 శాతం పారిశుధ్య నిర్వహణ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అనంతపురంలో మురుగు నీటి సమస్యలు ఇంకా తీవ్రంగా ఉన్నాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నగరంలో సరైన భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల, ఇళ్ల నుండి వెలువడే మురుగు నీరు నేరుగా ఓపెన్ డ్రైన్స్‌లోకి పోవడంతో, మరువ వంక (30%) మరియు నడిమివంక (70%) తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. ఈ కాలుష్యం లి తడకలేరు నది, సింగనమల చెరువును ప్రభావితం చేసి, తాగునీటి వనరులను మరియు వ్యవసాయాన్ని దెబ్బతీస్తోంది. అదనంగా, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు డ్రైనేజీ మార్గాలను సంకుచితం చేయడం వల్ల నగరంలో నీటి నిల్వలు పెరిగి, వర్షాకాలంలో భీకర పరిస్థితులు నెలకొంటున్నాయి. భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల నీటి సంబంధిత వ్యాధులు, దోమల సమస్య, భూగర్భ జల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఈ సమస్య పరిష్కారం కోసం, అనంతపురం నగరానికి భూగర్భ మురుగు వ్యవస్థతో పాటు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మంజూరు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ ప్రతిపాదనకు మద్దతుగా AMRUT 2.0 లక్ష్యాలకు అనుగుణంగా, ఈ ప్రాజెక్టను త్వరితగతిన ఆమోదించి అమలు చేయాలని, తద్వారా నగరంలోని పారిశుధ్య, పర్యావరణ పరిస్థితులు మెరుగుపడి, ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు ఏర్పడాలని ఎంపీ అభిప్రాయపడ్డారు.

## నూకాలమ్మ తల్లిని దర్శించుకున్న యువ నాయకులు నల్లమిల్లి మనోజ్



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** పెదపూడి మండలం కాంద్రేగులలో గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు, కాంద్రేగుల గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్గా లో పరిశుభ్రత పనులను పర్యవేక్షించి, శుభ్రతతో ఉన్న మ్యాట్ ను ఏర్పాటు చేయనున్న టిడిపి ముస్లిం శ్రేణులు




**కనిగిరి మార్చి 28 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఈద్గాలో శుక్రవారం పరిశుభ్రత పనులను పామూరు టిడిపి ముస్లిం శ్రేణులు పర్యవేక్షించారు. పవిత్రమైన రంజాన్ నవాజ్ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నిష్టతో జరుపుకునేందుకు ఈద్గా ను పరిశుభ్రం చేసి, నమాజ్ కు విచ్చేసే ముస్లిం సోదరుల సౌకర్యార్థం శుభ్రత తో కూడిన మ్యాట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని షేక్ గౌస్ బాషా, సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, అష్రఫ్ చిన హాజీ మలన్, ఫత్తు మస్తాన్, హాజీ గౌస్, జిలాని భాష, ఆర్ ఆర్ రఫీ, రహిమాన్, సుబహాని, అస్లీమ్ తదితర టిడిపి ముస్లిం శ్రేణులు పేర్కొన్నారు.

## డ్రోన్ ద్వారా శాంతిభద్రతను పరిరక్షణ

**రూ. 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలను అందజేసిన అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్**

**అనంతపురం జిల్లా పోలీసుల అందుబాటులో 21 డ్రోన్ కెమేరాలు .**



**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం మార్చి 28:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలీసుశాఖ డ్రోన్ వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రతీ రెండు పోలీసు స్టేషన్లకు ఒక డ్రోన్ కెమేరా ప్రకారం కేటాయించి నిఘా పటిష్టం చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారుకమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలు అందజేసిన "అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్, తాడిపత్రి" వారిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసిన ఎస్పీ డ్రోన్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు...దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ తో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట... అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. అంతేకాకుండా... హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలను పసిగట్టడం, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం... వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో ఈ డ్రోన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు . కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని నిర్మానుష్య ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుంది. పోలీసు విధులకు టెక్నాలజీతో కూడిన డ్రోన్ల సేవలు తోడైతే జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు వీలుంటుందన్నారు .. ఇదివరకే జిల్లా పోలీసుశాఖకు వితరణగా సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 10 లక్షలు విలువచేసే 6 డ్రోన్ కెమేరాలను అందజేసిన జిందాల్ స్టీల్ కంపెనీ వారిని మరియు రూ. 3.10 లక్షల విలువ చేసే 02 డ్రోన్ కెమేరాలను అందజేసిన సప్తగిరి క్యాంపర్ ప్రయివేట్ లిమిటెడ్ వారి సేవలను ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గారు గుర్తు చేసుకుంటూ వారిని అభినందించారుఈ కార్యక్రమంలో తాడిపత్రి అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్ ఎక్స్టర్నల్ రిలేషన్స్ హెడ్ ఎం.నరేందర్ , ఎక్స్టర్నల్ రిలేషన్స్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్ వెంకటేష్, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పవరం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** అనపర్తి మండలం కొప్పవరం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 135 వ తీర్థ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. ఈ తీర్థ మహోత్సవం లో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో తాడి సూరా రెడ్డి ( కొప్పవరం గ్రామ మాజీ సర్పంచ్) , మల్లిడి వీర్రాఘవరెడ్డి (కొప్పవరం గ్రామ ఉపసర్పంచ్) , కర్రి సర్రెడ్డి (కొప్పవరం గ్రామమాజీ ఎంపీటీసీ సభ్యులు) , గొలుగూరి దుర్గారెడ్డి ( అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ ), సత్తి ప్రదీప్ రెడ్డి , మల్లిడి సత్తిరెడ్డి , కర్రి బులి మోహన్ రెడ్డి , కర్రి వెంకటరెడ్డి తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర సారధ్యంలో దివాకరపల్లి లో పర్యటించిన కలెక్టర్, మంత్రి




**కనిగిరి మార్చి 28 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలంలోని దివాకరపల్లి లో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియ శుక్రవారం బయోగ్యాస్ నిర్మాణ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియ మాట్లాడుతూ ఏప్రిల్ 2 వ తేదీన మంత్రివర్యులు నారా లోకేష్, రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ బయోగ్యాస్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో శాఖల వారీగా తీసుకోవలసిన చర్యల పైన అధికారులకు దిశా నిర్దేశం చేశా మన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద

# పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**– : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 28 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోఎన్టీఆర్ భరోసా పథకం కింద ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం పెన్షన్లు 2,79,165 ఉండగా, పెన్షన్ల మొత్తం 123.76 కోట్ల రూపాయలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని, ముందుగా వెళ్ళరాదన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతికి తావివ్వరాదన్నారు. లబ్ధిదారులను మంచి మాటలతో పలకరించాలని, వృత్తిపరమైన ప్రవర్తన ముఖ్యమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెన్షన్ల పంపిణీకి సంబంధించి పేదల సేవలో ప్రభుత్వం అని చెప్పడం జరిగిందని, ఎలాంటి హడావుడి లేకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి శనివారంలోగా బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకొని పెట్టుకోవాలని, ఈ విషయమై ఆయా మండలాల ఎంపీడీవోలు బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతివారం రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ కు సంబంధించి సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడి ఏం జరిగిందనేది అనలైజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా నుంచి బస్సు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, రైతులు, లేబర్స్ ను గుర్తించి అక్కడికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం లైజన్ అధికారులను నియమించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, లేబర్ డీసీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్ ద్వారా శాంతిభద్రతను పరిరక్షణ

**రూ. 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలను అందజేసిన అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్**

**అనంతపురం జిల్లా పోలీసుల అందుబాటులో 21 డ్రోన్ కెమేరాలు .**





**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం మార్చి 28:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలీసుశాఖ డ్రోన్ వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రతీ రెండు పోలీసు స్టేషన్లకు ఒక డ్రోన్ కెమేరా ప్రకారం కేటాయించి నిఘా పటిష్టం చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారుకమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలు అందజేసిన "అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్, తాడిపత్రి" వారిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసిన ఎస్పీ డ్రోన్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు...దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ తో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట... అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. అంతేకాకుండా... హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలను పసిగట్టడం, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం%‰% వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో ఈ డ్రోన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు . కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని నిర్మానుష్య ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుంది. పోలీసు విధులకు టెక్నాలజీతో కూడిన డ్రోన్ల సేవలు తోడైతే జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు వీలుంటుందన్నారు . ఇదివరకే జిల్లా పోలీసుశాఖకు వితరణగా సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 10 లక్షలు విలువచేసే 6 డ్రోన్ కెమేరాలను అందజేసిన జిందాల్ స్టీల్ కంపెనీ వారిని మరియు రూ. 3.10 లక్షల విలువ చేసే 02 డ్రోన్ కెమేరాలను అందజేసిన సప్తగిరి క్యాంపర్ ప్రయివేట్ లిమిటెడ్ వారి సేవలను ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గారు గుర్తు చేసుకుంటూ వారిని అభినందించారుఈ కార్యక్రమంలో తాడిపత్రి అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్ ఎక్స్టర్నల్ రిలేషన్స్ హెడ్ ఎం.నరేందర్ , ఎక్స్టర్నల్ రిలేషన్స్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్ వెంకటేష్, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాల్లో విద్యార్థులకు

# మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం-మంత్రి వాసంశెట్టి సుభాష్


**ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ పరికరాలు అందిస్తాం.**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** సర్వ శిక్షా అభియాన్( ఎస్ ఎస్ ఏ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాల్లోని మానసిక దివ్యాంగ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించి తోడ్పాటు అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. శుక్రవారం రామచంద్రపురం లోని భవిత కేంద్రాన్ని మంత్రి సుభాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మానసిక విద్యార్థుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను భవిత విద్య ఉపాధ్యాయులు మోర్త బాబు, చామర్తి నాగమణి లను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థుల కోసం త్వరలోనే సి ఎస్ ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ద్వారా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీకు అవసరమైన పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థుల కోసం రెండు ఆటోలు కొనుగోలు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. పుట్టుకతో ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత విద్యార్థులను పూర్తిగా సంరక్షిస్తామని మంత్రి సుభాష్ అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరీలు భవిత కేంద్రంలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. రామచంద్రపురం నియోజవర్గంలో మండలానికి ఒకటి చొప్పున 3 భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రామచంద్రపురం మండలంలో 173 మంది మానసిక దివ్యాంగ విద్యార్థులను(ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు) గుర్తించామని, వీరిలో 50 మంది భవిత కేంద్రంలో ఉన్నారని, మిగిలినవారు ఆయా స్కూళ్లలో ఉన్నారన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం మానవతా దృక్పథంతో సహకరించేందుకు ముందుకు వచ్చిన మంత్రి సుభాష్ కు ఎంఈఓ లు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



## చిన్నశేష వాహనంపై

# విహరించిన శ్రీ కోదండరాముడు





**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 28:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఉదయం 8 గంటలకు చిన్నశేష వాహనంపై శ్రీ కోదండరాముడు విహరించి భక్తులను ఆశీర్వదించారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్టమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీ శక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్ , టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 28:** ధర్మవరం పట్టణం బాల గొండ శ్రీ రాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం అనాధ ఆశ్రమం లో ఆయన మిత్రులు కుటుంబ సభ్యులు ఘనంగా నివాళు లు అర్పించిన అనంతరం వారికి గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో బాలాజీ, ప్రతాప్ రెడ్డి, పవన్ రెడ్డి, అభి, మల్లీ, సంతోష్, సాయి, జయ, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ

**సహస్ర చేతులు మీదుగా దివ్యాంగుల పిల్లలకు పౌష్టికాపరం**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** చిన్నం వీరరామా రెడ్డి సత్యవేణి దంపతుల కుమార్తె సహస్ర మొదటి పుట్టినరోజు సందర్భంగా రైజింగ్ హ్యాండ్స ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవిత సెంటర్లో ఉన్న దివ్యాంగుల పిల్లలకు ప్రోటీన్ పౌడర్ లు, పాలు పెరుగు ప్యాకెట్లు, రొట్టే, రస్కులు, బిస్కెట్స్, టాటా గ్లూకోస్, సబ్బులు, పలకలు కనికులు పంపిణి చేయడం జరిగింది. అంతేకాకుండా మట్టి బొమ్మలు అమ్ముకునే నిరుపేద కుటుంబానికి 20 కేజీలా గోదుగా పిండి, నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా చిన్నం వీరరామా రెడ్డి సత్యవేణి దంపతులు మాట్లాడుతూ మాపాప పుట్టిన రోజు వేడుకలు పేదవారి మధ్య చేసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఈరోజు ఎప్పటికీ మర్చిపోలేనని అనందం వ్యక్తం చేశారు.

## వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించేక్రమంలో హెల్మెట్ లేనివారికిఫైన్ ఆఫైన్ల హెల్మెట్లు కొని ఇచ్చిన సిఐ సురేష్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** మోటర్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని మండపేట టౌన్ సిఐ దారం సురేష్ పేర్కొన్నారు. మండపేట పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో మండపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ ఎస్ఐ జి చంటి లు ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేశారు. ఈ తనిఖీ చేసే క్రమంలో హెల్మెట్ ఉపయోగించని కొంతమంది వాహనదారులకు ఫైన్ విధించకుండా ఫైన్ చెల్లించే నగదుతో వారికి హెల్మెట్లు కొనిచ్చారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. హెల్మెట్ అనేది వారి కుటుంబానికి కూడా శ్రీరామరక్ష లాంటిదని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ఉపయోగిస్తే రోడ్డు ప్రమాదాల సంభవించే మరణాలు అరికట్టవచ్చని ఆయన అన్నారు.

## కాండ్రేగుల గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మవారి తీర్థ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** పెదపూడి మండలం కాండ్రేగుల గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి తీర్థ మహెూత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. ఈ తీర్థ మహెూత్సవం లో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ మహెూత్సవంలో గుత్తుల రమణ ( పెదపూడి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్),సాంబత్తుల చంటి (అనపర్తి నియోజక వర్గ వైయస్ఆర్‌సీపీ యస్ సి సెల్ అధ్యక్షులు) , కట్టా విజయరాజు (కాండ్రేగుల గ్రామ కన్వీనర్) , కురుపూడి మాధవ లత శ్రీనివాస్ (గండ్రేడు సర్పంచ్) , పేపకాయల వెంకటలక్ష్మి ( జెడ్పీటీసీ సభ్యులు) , పేపకాయల వెంకటరమణ (ఎంపీటీసీ సభ్యులు) , కురుపూడి వీర వెంకట సత్యనారాయణ (కాండ్రేగుల గ్రామ సర్పంచ్) , తాళ్లూరి శ్రీను (బి సి సి ఎల్ ప్రెసిడెంట్) , పేపకాయల వెంకట మహేశ్వర రావు , పేపకాయల వెంకన్న , గెద్దాడ త్రిమూర్తులు , నీలం వెంకటరమణ , కైకోలు సత్తిబాబు తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు



**అంకుశం న్యూస్ తిరుమల మార్చి28:** హిందూ ధర్మం ఛానెల్ రూపొందించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తిరుమలలోని శ్రీ పెద్ద జీయర్ మఠంలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామితో కలిసి ఆవిష్కరించారు. పంచాంగంలోని విశేషాలను చైర్మన్ పెద్ద జీయర్ స్వామికి వివరించారు. ఈ సందర్భంగా మఠంలోని మందిరంలో పంచాంగాలకు పూజలు నిర్వహించి చైర్మన్ ను పెద్ద జీయర్ స్వామి పట్టు వస్త్రంతో సత్కరించి ఆశీర్వాదం అందజేశారు.